# యిర్మీయా 5వ అధ్యాయము

**1** యెరూషలేము వీధులలో అటు ఇటు పరుగెత్తుచు చూచి తెలిసికొనుడి; దాని రాజవీధులలో విచారణ
చేయుడి, న్యాయము జరిగించుచు నమ్మకముగానుండ యత్నించుచున్న ఒకడు మీకు కనబడిన యెడల నేను
దాని క్షమించుదును. 2 యెహోవా జీవముతోడు అనుమాట పలికినను వారు మోసమునకై ప్రమాణము చేయుదురు. 3
యెహోవా, యథార్థతమీదనే గదా నీవు దృష్టి యుంచు చున్నావు? నీవు వారిని కొట్టితివి గాని వారికి దుఃఖము
కలుగలేదు; వారిని క్షీణింపజేసియున్నావు గాని వారు శిక్షకు లోబడనొల్లకున్నారు. రాతికంటె తమ ముఖములను
కఠినముగా చేసికొనియున్నారు, మళ్లుటకు సమ్మతింపరు. 4 నేనిట్లనుకొంటిని–వీరు ఎన్నికలేనివారై యుండి యెహోవా
మార్గమును, తమ దేవుని న్యాయవిధిని ఎరుగక బుద్ధిహీనులైయుఆన్నరు. 5 ఘనులైనవారియొద్దకు పోయెదను
వారితో మాటలాడెదను, వారు యెహోవా మార్గమును, తమ దేవుని న్యాయవిధిని ఎరిగినవారై యుందురుగదా
అని నేననుకొంటిని. అయితే ఒకడును తప్పకుండ వారు కాడిని విరిచినవారుగాను కట్లను తెంపు కొనినవారుగాను
ఉన్నారు. 6 వారు తిరుగుబాటు చేసి బహుగా విశ్వాసఘాతకులైరి గనుక అరణ్యమునుండి వచ్చిన సింహము
వారిని చంపును, అడవి తోడేలు వారిని నాశనము చేయును, చిరుతపులి వారి పట్టణములయొద్ద పొంచియుండును,
వాటిలోనుండి బయలుదేరు ప్రతివాడు చీల్చబడును. 7 నీ పిల్లలు నన్ను విడిచి దైవము కానివాటి తోడని ప్రమాణము
చేయుదురు; నేను వారిని తృప్తిగ పోషించినను వారు వ్యభిచారము చేయుచు వేశ్యల ఇండ్లలో గుంపులు కూడుదురు;
నేనెట్లు నిన్ను క్షమించుదురు? 8 బాగుగా బలిసిన గుఱ్ఱములవలె ప్రతివాడును ఇటు అటు తిరుగుచు తనపొరుగువాని
భార్యవెంబడి సకిలించును. 9 అట్టి కార్యములనుబట్టి నేను దండింపకుందునా? అట్టి జనముమీద నా కోపము
తీర్చుకొన కుందునా? ఇదే యెహోవా వాక్కు. 10 దాని ప్రాకారములెక్కి నాశనము చేయుడి, అయినను నిశ్శేషముగా
నాశనము చేయకుడి, దాని శాఖలను కొట్టి వేయుడి, అవి యెహోవావి కావు. 11 ఇశ్రాయేలు వంశస్థులను
యూదా వంశస్థులును బహుగా విశ్వాసఘాతకము చేసియున్నారు; ఇదే యెహోవా వాక్కు. 12 వారు – పలుకువాడు
యెహోవా కాడనియు ఆయన లేడనియు, కీడు మనకు రాదనియు, ఖడ్గమునైనను కరవునైనను చూడమనియు, 13
ప్రవక్తలు గాలి మాటలు పలుకు దురనియు, ఆజ్ఞ ఇచ్చువాడు వారిలే లేడనియు, తాము చెప్పినట్లు తమకు
కలుగుననియు చెప్పుదురు. 14 కావున సైన్యముల కధిపతియు దేవుడునగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు–
వారు ఈ మాటలు పలికినందున నా వాక్యములు వారిని కాల్చునట్లు నీ నోట వాటిని అగ్నిగాను ఈ జనమును
కట్టెలుగాను నేను చేసెదను; ఇదే యెహోవా వాక్కు. 15 ఇశ్రాయేలు కుటుంబమువారలారా, ఆలకించుడి,
దూరమునుండి మీ మీదికి ఒక జనమును రప్పించెదను, అది బలమైన జనము పురాతనమైన జనము; దాని
భాష నీకు రానిది, ఆ జనులు పలుకుమాటలు నీకు బోధపడవు. 16 వారి అమ్ముల పొది తెరచిన సమాధి,
వారందరు బలాఢ్యులు, 17 వారు నీ పంటను నీ ఆహారమును నాశనము చేయుదురు, నీ కుమారులను నీ
కుమార్తెలను నాశనము చేయుదురు, నీ గొఱ్ఱెలను నీ పశువులను నాశనము చేయుదురు, నీ ద్రాక్షచెట్ల ఫలమును
నీ అంజూరపు చెట్ల ఫలమును నాశనము చేయుదురు, నీకు ఆశ్రయముగానున్న ప్రాకారములుగల పట్టణములను
వారు కత్తిచేత పాడు చేయుదురు. 18 అయినను ఆ దినములలో నేను మిమ్మును శేషము లేకుండ నశింపజేయను;

ఇదే యెహోవా వాక్కు. 19– మన దేవుడైన యెహోవా దేనినిబట్టి ఇవన్నియు మాకు చేసెనని వారడుగగా నీవు
వారితో ఈలాగనుము–మీరు నన్ను విసర్జించి మీ స్వదేశములో అన్యదేవతలను కొలిచినందుకు, మీదికాని
దేశములో మీరు అన్యులను కొలిచెదరు అని యెహోవా సెలవిచ్చుచున్నాడు. 20 యాకోబు వంశస్థులకు ఈ మాట
తెలియజేయుడి, యూదా వంశస్థులకు ఈ సమాచారము చాటించుడి. 21– కన్నులుండియు చూడకయు
చెవులుండియు వినకయు నున్న వివేకములేని మూఢులారా, ఈ మాట వినుడి. 22 సముద్రము ఆటలేకుండునట్లును,
దాని తరంగము లెంత పొర్లినను అవి ప్రబలలేకయు, ఎంత ఘోషించినను దాని దాటలేకయు ఉండునట్లును,
నిత్యనిర్ణయము చేత దానికి ఇసుకను సరిహద్దుగా నియమించిన నాకు మీరు భయపడరా? నా సన్నిధిని వణకరా?
ఇదే యెహోవా వాక్కు. 23 ఈ జనులు తిరుగుబాటును ద్రోహమును చేయు మనస్సుగలవారు, వారు తిరుగుబాటు
చేయుచు తొలగి పోవుచున్నారు. 24 వారు– రండి మన దేవుడైన యెహోవా యందు భయభక్తులు కలిగియుందము,
ఆయనే తొలకరి వర్షమును కడవరివర్షమును దాని దాని కాలమున కురిపించువాడు గదా; నిర్ణయింపబడిన
కోతకాలపు వారములను ఆయన మనకు రప్పించునని తమ మనస్సులో అనుకొనరు. 25 మీ దోషములు వాటి
క్రమమును తప్పించెను, మీకు మేలు కలుగకుండుటకు మీ పాపములే కారణము. 26 నా జనులలో దుష్టులున్నారు,
పక్షి వేటగాండ్రు పొంచియుండునట్లు వారు పొంచియుదురు వారు బోనులు పెట్టుదురు, మనుష్యులను
పట్టుకొందురు. 27 పంజరము పిట్టలతో నిండియుండునట్లు వారి యిండ్లు కపటముతో నిండియున్నవి, దానిచేతనే
వారు గొప్పవారును ఐశ్వర్య వంతులును అగుదురు. 28 వారు క్రొవ్వి బలిసియున్నారు, అంతేకాదు అత్యధికమైన
దుష్కార్యములు చేయుచున్నారు, తండ్రిలేనివారు గెలువకుండునట్లు వారి వ్యాజ్యెమును అన్యాయముగా తీర్చుదురు,
దీనుల వ్యాజ్యెమును తీర్పునకు రానియ్యరు. 29 అట్టివాటిని చూచి నేను శిక్షింపక యుందునా? అట్టి జనులకు
నేను ప్రతి దండన చేయకుందునా? ఇదే యెహోవా వాక్కు. 30 ఘోరమైన భయంకర కార్యము దేశములో
జరుగుచున్నది. 31 ప్రవక్తలు అబద్ధ ప్రవచనములు పలికెదరు. యాజకులు వారి పక్షమున ఏలుబడి చేసెదరు,
ఆలాగు జరుగుట నా ప్రజలకు ఇష్టము; దాని ఫలము నొందునప్పుడు మీరేమి చేయుదురు?

# Jeremiah 5

[1]Run ye to and fro through the streets of Jerusalem, and see now, and know, and seek in the broad places thereof, if ye can find a man, if there be any that executeth judgment, that seeketh the truth; and I will pardon it.

[2]And though they say, The LORD liveth; surely they swear falsely.

[3]O LORD, are not thine eyes upon the truth? thou hast stricken them, but they have not grieved; thou hast consumed them, but they have refused to receive correction: they have made their faces harder than a rock; they have refused to return.

[4]Therefore I said, Surely these are poor; they are foolish: for they know not the way of the LORD, nor the judgment of their God.

5I will get me unto the great men, and will speak unto them; for they have known the way of the
LORD, and the judgment of their God: but these have altogether broken the yoke, and burst the
bonds.

6Wherefore a lion out of the forest shall slay them, and a wolf of the evenings shall spoil them, a
leopard shall watch over their cities: every one that goeth out thence shall be torn in pieces: because
their transgressions are many, and their backslidings are increased.

7How shall I pardon thee for this? thy children have forsaken me, and sworn by them that are no
gods: when I had fed them to the full, they then committed adultery, and assembled themselves by
troops in the harlots' houses.

8They were as fed horses in the morning: every one neighed after his neighbour's wife.

9Shall I not visit for these things? saith the LORD: and shall not my soul be avenged on such a nation
as this?

10Go ye up upon her walls, and destroy; but make not a full end: take away her battlements; for they
are not the LORD's.

11For the house of Israel and the house of Judah have dealt very treacherously against me, saith the
LORD.

12They have belied the LORD, and said, It is not he; neither shall evil come upon us; neither shall we
see sword nor famine:

13And the prophets shall become wind, and the word is not in them: thus shall it be done unto them.

14Wherefore thus saith the LORD God of hosts, Because ye speak this word, behold, I will make my
words in thy mouth fire, and this people wood, and it shall devour them.

15Lo, I will bring a nation upon you from far, O house of Israel, saith the LORD: it is a mighty nation,
it is an ancient nation, a nation whose language thou knowest not, neither understandest what they
say.

16Their quiver is as an open sepulchre, they are all mighty men.

17And they shall eat up thine harvest, and thy bread, which thy sons and thy daughters should eat:
they shall eat up thy flocks and thine herds: they shall eat up thy vines and thy fig trees: they shall
impoverish thy fenced cities, wherein thou trustedst, with the sword.

18Nevertheless in those days, saith the LORD, I will not make a full end with you.

19And it shall come to pass, when ye shall say, Wherefore doeth the LORD our God all these things
unto us? then shalt thou answer them, Like as ye have forsaken me, and served strange gods in your
land, so shall ye serve strangers in a land that is not your's.

[20]Declare this in the house of Jacob, and publish it in Judah, saying,

[21]Hear now this, O foolish people, and without understanding; which have eyes, and see not; which
have ears, and hear not:

[22]Fear ye not me? saith the LORD: will ye not tremble at my presence, which have placed the sand
for the bound of the sea by a perpetual decree, that it cannot pass it: and though the waves thereof
toss themselves, yet can they not prevail; though they roar, yet can they not pass over it?

[23]But this people hath a revolting and a rebellious heart; they are revolted and gone.

[24]Neither say they in their heart, Let us now fear the LORD our God, that giveth rain, both the
former and the latter, in his season: he reserveth unto us the appointed weeks of the harvest.

[25]Your iniquities have turned away these things, and your sins have withholden good things from you.

[26]For among my people are found wicked men: they lay wait, as he that setteth snares; they set a trap,
they catch men.

[27]As a cage is full of birds, so are their houses full of deceit: therefore they are become great, and
waxen rich.

[28]They are waxen fat, they shine: yea, they overpass the deeds of the wicked: they judge not the
cause, the cause of the fatherless, yet they prosper; and the right of the needy do they not judge.

[29]Shall I not visit for these things? saith the LORD: shall not my soul be avenged on such a nation as
this?

[30]A wonderful and horrible thing is committed in the land;

[31]The prophets prophesy falsely, and the priests bear rule by their means; and my people love to have
it so: and what will ye do in the end thereof?